

# అంతౌడిక బూటకం

పి. లక్ష్మీదేవి

"అమ్మా ! అమ్మా !" అంటూ హడావిడిగా వస్తున్న కూతుర్ని చూసి—

"ఏమిటే ఆ హడావిడి ఇప్పుడేకదా! సరోజా నువ్వు సినిమాకి వెళతానని వెళ్ళేరు. అప్పుడే వచ్చేవేంటి టిక్కెట్లు దొరకలేదా!" అంది పార్వతమ్మ...

"అమ్మా ! నీగొడవ నీదేగాని నేను చెప్పేది ఏమైనా వినిపించుకొంటావా ! నేను సరోజా సినిమాకు బయలుదేరుతుంటే నాకు ఫోనువచ్చింది. నాకు ఫోన్ చేసేవాళ్ళు ఎవరా అని వెళ్ళేను హాస్పటల్ నుంచి ఎవరో శేఖరట అతని పేరు ఎవరో తీసుకొచ్చి ఇక్కడ జాయిన్‌చేసి వెళ్ళిపోయారు మళ్ళీ ఎవరూ రాలేదు అతనికి తెలివి వచ్చేక మీవాళ్ళు ఎవరైనా ఉన్నారా ! అని అడిగితే మీ అడసు చెప్పారు వెంటనే మీకు ఫోను చేస్తున్నాం మీరు వెంటనే బయలుదేరి రండి' అని ఫోన్ చేసారు"

అంతవరకు కూతురు చెప్పేది ఆశ్చర్యంగా వింటున్న పార్వతమ్మగారు శేఖరం' అంటే మీ ఆయన కాదుకదా ! కొంపదీసి, అయినా అతను నీకు ఎందుకు ఫోన్ చేయిస్తాడు నీకు విడాకులు ఇచ్చేసాక ఇంకా ఏ మొహంపెట్టుకు మాట్లాడతాడు ! మొహం చెల్లద్దూ"

"అమ్మా ! ఎవరో శేఖరం అయితే నాకు ఎందుకు ఫోన్ చేయిస్తాడు. అయినావెళ్ళి తెలుసుకొందామని వెళ్ళేను హాస్పటల్‌కి వెళ్ళిన నేను అక్కడి పరిస్థితిచూసి స్టన్‌అయిపోయాను.

నా మెళ్ళో మూడుముళ్ళువేసిన శేఖరమే ! పెళ్ళయిన వెంటనే నానాబాధలు పెట్టి నన్ను రకరకాలుగా హింసించిన శేఖరం, పెళ్ళయిన రెండేళ్ళకే విడాకుల కోసం కోర్టుకెళ్ళిన శేఖరం ఈనాడు కాలు, చెయ్యి పడిపోయి నాఅనేవాళ్ళు లేక ఒంటరిగా, పిచ్చివాడులా అలా మంచం మీద పడుంటే నాకు తెలియకుండానే నాకళ్ళమ్మట నీళ్ళు ధారాపాతంగా కారడం మొదలెట్టాయి. అలాంటి స్థితి పగవాళ్ళకూడా వద్దు ఆ స్థితిలో ఉన్న ఆయన నాకు చేసిన అన్యాయం మరచిపోయాను. నా అడుగుల చప్పుడుకు కళ్ళు తెరిచిన శేఖరం నన్ను చూడగానే...

"సుశీలా వచ్చేవా! నేను నీకు ఎంత ద్రోహం చేసినా నన్ను ఈ స్థితిలో చూసేటప్పటికి నీవు ఏడుస్తున్నావా ! నాగురించి కన్నీళ్ళు కార్చేవాళ్ళు ఒకరైనా ఉన్నారంటే నాకు చాలా సంతోషంగా ఉంది ఇక నేనేమైపోయినా పర్వాలేదు. నీకు చేసిన అన్యాయానికి ప్రతిఫలంగా ఈ బాధ అనుభవిస్తున్నాను. నిన్ను చాలా బాధలుపెట్టేను. హింసించాను. నీవు రావనుకొన్నాను. కాని నా నమ్మకాన్ని వమ్ముచేస్తూ నీవు వచ్చావు నీవు దేవతవు నన్ను క్షమించు" అంటూ వేడుకొన్నాడమ్మా శేఖరం....

అంతటితో ఆయన మాటలు ఆపు చేస్తూ "మిమ్మల్ని మళ్ళీ మామూలు మనిషిని చేస్తాను. ఎంత డబ్బయినాసరే మీ కాలు. చెయ్యి వచ్చేలా చేస్తాను. మిమ్మల్ని మా ఇంటికి తీసుకెళ్ళి డాక్టరుగార్ని ఇంటికివచ్చి వైద్యంచేసేలా డాక్టరుతో మాట్లాడతాను. ఉండండి డాక్టరుతో మాట్లాడి వస్తాను"

"ఆగు ! సుశీలా ! నీకు ఎంత ద్రోహం చేసినా నాగురించి నాఆరోగ్యం గురించి బాధపడుతున్నావు ఇలాంటి దేవతకు నేను విడాకులిచ్చి దూరం చేసుకొన్నాను అంటూ నా చేతుల్లో మొహంపెట్టి చాలాసేపు బాధపడ్డారమ్మా..."

ఏదో కథలాగ వింటున్న పార్వతమ్మగారు తేరుకొని "అతను అందితే జుట్టు, అందకపోతే కాళ్ళు పట్టుకొంటాడని నీకు తెలుసుకదా ! అతను అలా కళ్ళమ్మట నీళ్ళు పెట్టుకుంటే నీవు కరిగిపోయి, మీకు నేనున్నాను అని ధైర్యంచెప్పి వచ్చావన్నమాట. అయినా ఏడ్చే మొగాడిని, నవ్వే ఆడదాన్ని నమ్మకూడదంటారు. అయినా

బాగానే నడుస్తున్నారు కొద్దిగా కుంటుతూ ! పుట్టుకతో వచ్చిన బుద్ధి పుడకలతోగాని పోదంటారు. కాని అయనున్ను ఇదివరకు చూసినవాళ్ళు ఇప్పుడు చూస్తే ఆశ్చర్యపోతారు. ఇక్కడే ఏదైనావ్యాపారం చేయమంటూ


గోపి.

నీకు విడాకులు ఇచ్చేసినవాడు మళ్ళీ ఏ మొహం పెట్టుకొని నీకు కబురుపంపించాడు. ఫోన్ చేయగానే నీవువెళ్ళిపోయావన్నమాట వెళ్ళినదానివి నాలుగూ మొహంమీద అడిగిరాక "మీకు నేను వైద్యం చేయించి కాలు, చెయ్యి వచ్చేలా చేస్తాను. అంటావా! ఇప్పుడు చేసేవాళ్ళు ఎవరూలేరు అని నీవు జ్ఞాపకం వచ్చావు. విడాకులు ఇచ్చేసిన ఇన్నేళ్ళవరకు ఒక్కసారి కూడ గుర్తురాలేదు నువ్వు? పోనీ నీవు అతన్ని ఇక్కడికి తీసుకువచ్చి ఖరీదయిన మందులుఅవీ ఇప్పించి అతన్ని మామూలు మనిషినిచేస్తే మళ్ళీ అతని బుద్ధిమారు పోదని గ్యారంటీ ఏమిటి? కుక్కతోక వంకర అన్నట్టుగా అతని బుద్ధి కూడ అలాంటిదే. నువ్వు ఎంత సాపు చేయాలని చూసిన మళ్ళీ మామూలుగా వచ్చేస్తుంది. నామాటవిని అతన్ని అలా వదిలేయి! అతను అలా మంచంమీదుంటే కొంతమంది ఆడపిల్లలజీవితాలు బాగుపడతాయి. అతను ఇప్పటికి ఎంతమంది జీవితాలతో ఆటలాడాడో"

"అమ్మా! నాజీవితం బాగుపడాలనిఉందా!" అంది సుశీల...

"అదేంటే అలాగంటావు మీనాన్నగారు, నేను ఎన్నికలలుకన్నాం నీగురించి. కాని అన్ని కలలు కని నిన్ను దుర్మార్గుడు అని తెలియక శేఖరం చేతుల్లో పెట్టాం. మళ్ళీ రెండేళ్ళకే విడాకులతో ఇంటికి వచ్చిన నిన్ను చూసి మీనాన్నగారు తన కళ్ళముందే నీజీవితం నాశనమైపోయింది అని కుమిలిపోయి లోపల్లోపలే బెంగతో అలా కృంగిపోయారు. ఆఖరికి ఆ బెంగే ఆయన ప్రాణం తీసింది. నేను నీకోసం గుండెరాయిచేసుకొని బ్రతుకుతున్నాను.

నీ జీవితం ఎప్పటికైనా ఒక ఒడ్డు చేరుతుందా అని ప్రాణాల్ని కళ్ళల్లో పెట్టుకొనా ను"

"అమ్మా! అయితే నా నిర్ణయానికి అడ్డు చెప్పకు. మళ్ళీ అతను మారి మేమిద్దరం ఒకటయితే నువ్వే సంతోషిస్తావు తప్పకుండా ఆ రోజు వస్తుందని నా మనస్సు చెబుతోంది! ఇందాక నీవు మాటల్లో కొంపతీసి 'మీ ఆయన శేఖరం కాదు కదా అన్నావు' విడాకులు తీసుకొన్నామని తెలిసికూడ నీవు ఆ మాట అనడం మానేసావా! అతనికి నేను మనస్ఫూర్తిగా సేవలు చేస్తాను. మళ్ళీ మేము కొత్త జీవితం ఆరంభిస్తాము డాక్టరుగార్ని అడిగాను. రేపు ఇంటికి తీసుకెళ్ళవచ్చు అన్నారు. ఆయన రోజూ వచ్చి చూస్తానన్నారు"

"సుశీలా! నీ ధైర్యం చూసి నాకు మళ్ళీ నీ జీవితం మీద ఆశ కలుగుతోంది. నీ జీవితం బాగుపడితే నేను నిశ్చింతగా కన్ను మూస్తాను" అంటూ కారే కన్నీటిని తుడుచుకొన్నారు పార్వతమ్మగారు

ఇంటికి తీసుకొచ్చిన శేఖరానికి అన్నీ తనే దగ్గరుండి చూసుకోసాగింది సుశీల పదహారు రోజులు ఆఫీసుకు సెలవు పెట్టింది. డాక్టరుగార్ని ఇంటికివచ్చి చూసే ఏర్పాటు చేసింది అల్లుడు పరిస్థితిచూసి పార్వతమ్మగారు కూడా చాలా బాధపడ్డారు

"ఎలా ఉంది నాయనా!" అని పలకరించారు

"మీ అమ్మాయికి చేసిన అన్యాయం ఇప్పుడు అనుభవిస్తున్నాను. పూర్వం ఏ జన్మలో చేసిన పాపం ఈ జన్మలో అనుభవించేవారు. ఇప్పుడు ఈ జన్మలో చేసిన పాపం ఈ జన్మలోనే అనుభవిస్తున్నాను దేవుళ్ళాంటి మిమ్మల్ని. సుశీలని చాలా బాధలకు గురిచేసాను అప్పుడు నేను చేసే పనులకు సుశీల అడ్డు చెపుతోంది అని ఆఖరికి విడాకులు కూడా ఇచ్చేసాను. ఇప్పుడు నా కాలు, చెయ్యి పడిపోయాకగాని నేను చేసింది ఎంత ద్రోహమో నాకు తెలిసొచ్చింది. నేను చేసిన పాపం నా కళ్ళ ముందు నిలబడింది అయినా మీరు కనుక నన్ను మళ్ళీ ఇంటికి తీసుకొచ్చి వైద్యం చేయిస్తున్నారు" అంటూ కారే కన్నీటిని తుడుచుకొన్నాడు శేఖరం.

"బాధపడకు నాయనా! జరిగింది జరిగిపోయింది. ఇకనైనా మీ ఇద్దరు కలిసి సుఖంగా ఉండండి. నీ కాలు, చెయ్యి తప్పకుండా తిరిగి వస్తాయి ఇప్పుడు ఎలాంటి వ్యాధికైనా మందుకని పెడుతున్నారు డాక్టరుగారి హస్తవాసి మంచిది" అంటూ పారతమ్మ శేఖరాన్ని ఓదార్చింది.

"అమ్మా! గతం నాస్తి, గతాన్ని తవ్వకోకు మళ్ళీ ఆయన మామూలు మనిషి అయి కొత్త జీవితం ప్రారంభిస్తాము డాక్టరుగారు కూడా తప్పకుండా నయమౌతుంది అన్నారు. నేను అలా సరోజా వాళ్ళింటికి వెళ్ళి వాళ్ళ నాన్నగారి దగ్గర డబ్బు అప్పుతెస్తాను."

* * *

కాలచక్రంలో గిర్రున మూడునెళ్ళు తిరిగాయి.

సుశీల సపర్యలతో డాక్టరుగారి మందులతో శేఖరం మెల్లి మెల్లిగా నడవడం మొదలెట్టాడు కర్ర పట్టుకొని

"సుశీలా! నేను లేచి ఇలా తిరగ గలుగుతున్నాను అంటే అది నీ చలువ వల్లే, నా కోసం శక్తికి మించిన అప్పులు చేసి నన్ను మామూలు మనిషిని చేసావు హాస్పటల్‌లో ఉండగా ఫోను రాగానే నీవు రాకుండా ఉంటే, వచ్చినా నీవెవరు?



## వెనకబడి


"ఏరా! నువు క్లాసులో వెనుకబడి వుంటున్నావట!" అడిగాడు వెంకట్రావు.

"అవున్నాన్నా! ముందు బెంచీల్లో ఖాళీలు లేవు" చెప్పాడు నానీ.

-బి.వి.ఎన్. బాబు (తెనాలి)

కాదండి

-ఉత్తమ్



నేనెవరు? నీకు నాకు సంబంధం ఏమిటి? విడాకులు పుచ్చుకొని కూడా ఏ ముహం పెట్టుకుని ఫోను చేయించారు అని ఉంటే నేను ఈ పాటికి ఇలా ఉండగలిగే వాణ్ణికాదు హాస్పిటల్‌లో నాఅనేవాళ్ళు లేక దిక్కులేని చావు చచ్చేవాణ్ణి"

"అంతమాట అనకండి ఇప్పటికైనా దేముడు నా ప్రార్థనలు విన్నాడు. మీ మనస్సు మారింది మీ ఆరోగ్యం బాగుపడింది. ఇంక నాకు ఏ బెంగా లేదు' అంది సుశీల

ఇన్నాళ్ళకు కూతురు మొహంలో నవ్వు చూసి సంతోషపడింది పార్వతమ్మగారు.

"సుశీలా! నీజీవితం బాగుపడ్డట్టే అంతేకన్నా నాకు కావలసింది ఏముంది నేను మా అన్నయ్య వాళ్ళింటికి వెళ్ళి వారంరోజులు ఉండివస్తాను. ఎన్నాళ్ళబట్టో రమ్మంటున్నాడు. వెళ్ళడం కుదర లేదు" అని అడిగారు పార్వతమ్మగారు

అలాగే వెళ్ళమ్మా! త్వరగా వచ్చేయి!" అంది సుశీల.

"అలాగే ఈ రోజే వెళ్తాను ఈ వార్త మీ మావయ్య వింటే ఎంత సంతోషపడతాడో"

"ఈ లోగా సరోజా వాళ్ళింటికి వెళ్ళివస్తాను! తలుపేసుకో" అంటూ సరోజా వాళ్ళింటికి వెళ్ళింది సుశీల

"సరోజా! నీ రుణం. మీ నాన్నగారి రుణం తీర్చుకోలేనే. మీ నాన్నగారు నేను అడిగినప్పుడల్లా డబ్బిచ్చి ఆదుకొన్నారు. మీ నాన్నగారు డబ్బు మెల్లిగా నెల నెలా జీతంలో తీరుస్తాను అని చెప్పు. నువ్వు కూడా నాకు చాలా ధైర్యం చెప్పావు కష్టంలో ఉన్నప్పుడు పదిరాళ్ళు వేయడానికే చూస్తారు గాని మీకులా ఆదుకునేవాళ్ళు ఉండరు. మీ అందరి దయవల్ల ఆయన మా మూలు మనిషయ్యారు"

"దానికేంలే ఎలా ఉన్నారు? ఆయన నడుస్తున్నారా!" అని అడిగింది సరోజ.

"బాగానే నడుస్తున్నారు కొద్దిగా కుంటుతూ! పుట్టుకతో వచ్చిన బుద్ధి పుడకలతో గాని పోదంటారు. కాని ఆయన్ను ఇదివరకు చూసిన వాళ్ళు ఇప్పుడుచూస్తే ఆశ్చర్యపోతారు. ఆయన్ని ఇక్కడే ఉండమని ఏదైనా వ్యాపారం చేయ మంటాను"

"సుశీలా! నీ జీవితం బాగుపడ్డందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. మీ అమ్మగారు ఏమంటున్నారు" అని అడిగింది సరోజ.

"మా అమ్మ చాలా సంతోషంగా ఉంది. అన్నట్లు మావయ్య ఇంటికి వెళ్ళి కొన్ని రోజు లుంటాను అంది. ఇంక నేను వెళ్తాను" అని లేచింది సుశీల

సుశీల ఇంటికి వెళ్ళేటప్పటికి పార్వతమ్మ గారు ప్రయాణానికి సిద్ధంగా ఉన్నారు "అమ్మా' పదవే నిన్ను బస్సు ఎక్కించివస్తాను."

"బాబు శేఖరం! నేను వెళ్ళివస్తాను. మందులు అవీ జాగ్రత్తగా వాడు" అంటూ చెప్పి వెళ్లారు పార్వతమ్మగారు

ఒకరోజు ఆఫీసునుంచి సుశీల ఇంటికెళ్ళేటప్ప టికి వీధిలోనే ఉన్నాడు శేఖరం. వచ్చేవా సుశీలా! నీ కోసం చూస్తున్నాను. నేను అలా డాక్టరు గారింటికి వెళ్ళి వస్తాను ఆయనతో కాసేపు మాట్లాడి వస్తాను. వెళ్తున్నాను"

"మీరు అంతదూరం నడవగలరా!" అని అడిగింది సుశీల "పరావాలేదు ఇప్పుడు ఎంత దూరమయినా నడవగలను, వెళ్తాను సుశీలా!"

"వెళ్తాను ఏమిటండి. వెళ్ళివస్తాను అనండి"

"ఆ! సరేలే" అంటూ నవ్వుకొంటూ వెళ్ళి పోయాడు. సందు మలుపు తిరిగే వరకు అలా చూస్తూ నిలబడింది. బట్టలు మార్చుకుని కాఫీ పెట్టుకొని తాగుతూ రేడియో పెడదామని వచ్చి రేడియో ఆన్ చేయపోయి దానిమీద కాగితం కని పిస్తే తీసి చదివింది.

"సుశీలా! నన్ను తిరిగి మామూలు మనిషిని చేసినందుకు చాలా కృతజ్ఞుడిని. నేను మళ్ళీ మావూరు వెళ్ళిపోతున్నాను. నాకు ఆ జీవితమే బాగుంది. జైల్లో జీవితంలా ఉంది ఇక్కడ నిన్న మా ఫ్రెండ్స్ ఉత్తరం వ్రాసేరు, నన్ను వచ్చెయ్యమని నేను తాగకుండా ఒక్కరోజు కూడా ఉండలేను. మూన్నెళ్ళనుంచి ఎంతో కష్టం మీద ఉన్నాను. రాణి. రోజా నాకోసం ఎదురు చూస్తున్నారట. ఇంక నా గురించి చూడకు నువ్వు ఎవరినైనా పెళ్ళిచేసుకో, నేను చేసేది అన్యాయ మని తెలిసినా నాకు ఆ జీవితమే బాగుంది. మీ అమ్మగారికి చివరిసారిగా నా నమస్కార ములు అని చెప్పు. నీకు ఎదురుపడి చెప్పలేక ఇలా ఉత్తరము రాసి పెట్టేను. నేను డాక్టరు గారింటికి వెళ్ళటం లేదు ఈ పాటికి బస్సులో ఉంటాను. అన్నట్టు నా దగ్గర టికెట్టుకి డబ్బులు లేవు. నీ పర్సులో ఓ వంద రూ.లు తీసాను. వెళ్తాను. ఇక నామీద ఆశ పెట్టుకోకు.

నీకు ఏమికాని

శేఖరం.

ఆ ఉత్తరం చదువుతూ అలాగే నిలబడి పోయింది, తల్లి అన్నమాటలు చెవుల్లో గింగురు మంటున్నాయి. అతని బుద్ధి కుక్కతోకలాంటిది. అమ్మా 'నీవు ఊరు నుంచి రాగానే ఏమి సమా ధానము చెప్పను. నీవన్నట్లు కుక్కతోక వంకరే. నేను సాపుచేద్దామని ప్రయత్నం చేసినా సాపు అవ్వలేదు. అంటూ రెండు చేతుల్లో మొహం దాచుకొని గట్టిగా ఏడ్చేసింది.

ఎక్కడో దూరంగా అనుబంధం, ఆత్మీయత అంతా ఒక బూటకం. ఆత్మతృప్తికే మనుషులు ఆడుకునే నాటకం. వింత నాటకం. అనే పాట మెల్లిగా చెవులకు సోకుతోంది. ✱

గుండెజబ్బు —యం. బి. కిషన్

